ఈ నెల 25 నుంచి శేషగిరిరావు చిత్ర ప్రదర్శన

● సీఎంకు ఆహ్వానం అందజేసిన కమిటీ ప్రతినిధులు



కొండపల్లి శేషగిరిరావు గీసిన ఇందిరాగాంధీ చిత్రపటాన్ని సీఎం రేవంత్‌రెడ్డికి అందజేస్తున్న వేణు, చిత్రంలో శిల్పి రమణారెడ్డి

హైదరాబాద్ సిటీ, జనవరి 7(ఆంధ్రజ్యోతి): ప్రఖ్యాత చిత్రకారుడు, భారతీయ చిత్రకళా రంగంలో తెలుగు వారి ఖ్యాతిని చాటిన కొండపల్లి శేషగిరిరావు శతజయంత్యుత్సవం సందర్భంగా ఆయన కుంచె నుంచి జాలువారిన చిత్రాలతో ఈనెల 25 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకు స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేయనున్నట్టు నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో చిత్ర ప్రదర్శన ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా మంగళవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వానించినట్టు ప్రముఖ శిల్పి రమణా రెడ్డి, కొండపల్లి శేషగిరిరావు తనయుడు వేణుగోపాలరావు తెలిపారు. ఈ సందర్భంగా శేషగిరిరావు గీసిన ఇందిరాగాంధీ చిత్రపటాన్ని రేవంత్‌రెడ్డికి బహూకరించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



కూకట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం బీఆర్‌ఎస్‌వీ 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర మాజీ జనరల్ సెక్రటరీ యశ్వంత్‌కుమార్, నాయకులు రాజు, బీఎస్ఎన్ కిరణ్‌యాదవ్, కలిదిండి రోజా, గోపరాజు శ్రీనివాసరావు, రాజు, తేజ తదితరులు పాల్గొన్నారు. - హైదర్‌నగర్, జనవరి 7(ఆంధ్రజ్యోతి)

క్షత్రియ సమాజ్ క్యాలెండర్..



జగద్గిరిగుట్ట, కూకట్‌పల్లి క్షత్రియ సమాజ్ క్యాలెండర్‌ను, హైదర్‌నగర్, అడ్డగుట్ట భాగ్యనగర్, ఎల్లమ్మబండ టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ 2025 క్యాలెండర్‌ను పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, నాయకులు సంజీవరెడ్డి, చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నరేష్, క్షత్రియ సమాజ్ సభ్యులు, మెకానిక్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. - హైదర్‌నగర్, జనవరి 7(ఆంధ్రజ్యోతి)

వరద నీటి కాల్వ పనుల పరిశీలన



అధికారులతో కలిసి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

హైదర్‌నగర్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట రోడ్డు హోలిస్టిక్ హస్పిటల్ వద్ద జరుగుతున్న వరదనీటి కాల్వ పనులను జీహెచ్‌ఎంసీ, వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అన్ని శాఖలు, ప్రజల సహకారంతో పనులు వేగంగా జరుగుతున్నాయని, పలు కాలనీల ప్రజల వినతుల మేరకు వరద నీటి కాల్వ పనులు చేపట్టామని, నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేస్తామన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ రాజీవ్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ మహదేవ్, హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ ఇన్‌చార్జి డీజీఎం శంషీర్, మేనేజర్ ప్రశాంతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన



ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ కేటీఆర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించేందుకు నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమాన్ని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులు వారి ఇళ్ల వద్దకు వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారి అన్నారు. లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా యాప్‌లో వివరాలు అప్‌లోడ్ చేయాలని ఆయన అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానికులు సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, జిల్లా గణేష్, షౌకత్ అలీమున్నా, పోశెట్టిగౌడ్, వెంకటేష్, షకీల్‌మున్నా, నరసింహులు, గౌస్, యాకుబ్, అలీ పాల్గొన్నారు.

కార్పొరేటర్ పాదయాత్ర



డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

హైదర్‌నగర్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ రిక్షా పుల్లర్స్ కాలనీ, రామకృష్ణనగర్‌లో వివిధ విభాగాలకు చెందిన అధికారులతో కలిసి పాదయాత్ర చేసి ఇందిర ఇళ్ల సర్వే, శానిటేషన్, సివరేజ్, ఎలక్ట్రికల్, సమస్యలను కార్పొరేటర్ రోజాదేవి పరిశీలించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు ఇప్పుడు సర్వే చేసే డేటాలో చాలా వరకు లేవని, అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ సీఓ పాపాగౌడ్, ఎలక్ట్రికల్ ఏఈ పీరునాయక్, వాటర్‌వర్క్స్ మేనేజర్ ప్రియాంక, కాలనీ సభ్యులు గిరిబాబు, భద్రయ్య, లింగయ్య, కృష్ణ, మల్లేష్, మధు, ప్రవీణ్, జగదీష్‌గౌడ్, కిరణ్, రవి, నవీన్, రవీందర్‌రావు, మోహన్‌చారి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఓవర్‌బ్రిడ్జి తెచ్చిన చిక్కు!

- యూ-టర్న్ లేక ఇబ్బంది పడుతున్న అల్లాపూర్ డివిజన్ వాసులు
- నిత్యం ట్రాఫిక్ జాంతో వాహనదారుల అవస్థలు
- తప్పని పరిస్థితుల్లో రాంగ్‌రూట్‌లో ఆటోలు, ద్విచక్రవాహనదారులు



ఆటో స్టాండ్ వద్ద బ్యారికేడ్ల మధ్య ఉన్న గ్యాప్‌లో యూ-టర్న్ చేస్తున్న ద్విచక్రవాహనదారులు

అల్లాపూర్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): ఫ్లై-ఓవర్లు, రైల్వే ఓవర్ బ్రిడ్జీలు వికాసానికి ఆనవాలు.. అయితే ఒక్కోసారి వాటి కారణంగా స్థానికులకు కూడా ఇబ్బందులు ఎదురవుతుంటాయి. రెండేళ్ల క్రితం ప్రారంభమైన ఖైతలాపూర్ రైల్వే ఓవర్ బ్రిడ్జితో మూసాపేట్, బాలనగర్, ఫతేనగర్‌తో పాటు కూకట్‌పల్లి వాసులు కూడా మాదాపూర్, హైటెక్ సిటీ, జూబ్లీహిల్స్ వెళ్లేందుకు సులభమైంది. కానీ ఖైతలాపూర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి రద్దీ, పలు ఆంక్షల కారణంగా స్థానిక కాలనీలైన పర్వత్‌నగర్, జనప్రియనగర్, శ్రీవివేకానందనగ్, తులసీనగర్ వాసులకు కొత్త సమస్యలు మొదలయ్యాయి.

పర్వత్‌నగర్ ఆటోస్టాండ్ కూడలి వద్ద సులువుగా రోడ్డు దాటి తమ పనులు చేసుకుపోయే స్థానికులు ఇప్పుడా ప్రాంతంలో డివైడర్లు ఏర్పాటు చేశారు. దీంతో రోడ్డు అవతల ఉన్నవారు ఎంతో దూరమయ్యారు. ఖైతలాపూర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి కారణంగా వాహనాల రద్దీ పెరిగింది. ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు మార్గాన్వేషణ చేయాలంటూ స్థానికులు కోరుతున్నారు. అవసరమైతే పర్వత్‌నగర్ కూడలి మలుపుల వద్ద రోడ్డు విస్తరణ చేపట్టాలని కోరుతున్నారు.



ఒకవైపు పూర్తిగా ఖాళీగా ఉండడంతో రాంగ్‌రూట్‌లో వెళ్తున్న ద్విచక్రవాహనం

పొరుగు కాలనీలను వేరు చేసిన బారికేడ్స్

గతంలో మాదాపూర్ అయ్యప్ప సొసైటీకి పర్వత్‌నగర్‌కు మధ్య చిన్నచిన్న పనులకు కూడా రాకపోకలు సాఫీగా ఉండేవి. ఇలా రోడ్డు పొడవునా బారికేడ్లు వేయడంతో పర్వత్ నగర్ వాసులు అటువైపు ప్రయాణాలను వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. సమీపంలో యూటర్న్ లేక, ఉన్న ఒక్క యూటర్న్ వరకు వెళ్లి రావాలంటే ట్రాఫిక్ సమస్యను ఎదుర్కోవాల్సి వస్తోందని వాహనదారులు, స్థానికులు చెబుతున్నారు.

షేరింగ్ ఆటోలకు నిత్యం పద్మవ్యూహమే..

షేరింగ్ ఆటో ఇదివరకు ప్రొ. జయశంకర్ విగ్రహం వద్ద నిలిచి ఉండేవి. మాదాపూర్, హైటెక్ సిటీ నుంచి ప్రయాణికులను తీసుకొచ్చిన ఆటోలు ఈ కూడలిలో యూ-టర్న్ చేసుకొని ఆగేవి. ఇప్పుడు అక్కడ అసలు కూడలి అనే మాటే లేక షేరింగ్ ఆటోలు ఎక్కడ నిలపాలో అర్థంకాక ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారు.

100 ఫీట్ల రోడ్డు జంక్షన్ వద్ద తీవ్రమైన రద్దీ

ఉదయం స్కూళ్లు, కాలేజీలకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్కూల్ బస్సులు, ఆటోలు, చెత్త డంప్ కారణంగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. దీంతో సమయం వృథా అవుతోందని వాహనదారులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూకట్‌పల్లి, మూసాపేట్ నుంచి ఖైతలాపూర్ కొత్త ఫ్లై-ఓవర్ మీదుగా మాదాపూర్, జూబ్లీహిల్స్ వెళ్లాలనుకునేవారు అయ్యప్ప సొసైటీ 100 ఫీట్ల రోడ్డు కూడలి వద్ద ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఉదయం, సాయంత్ర సమయాల్లో సిగ్నల్ దాటాలంటే కనీసం రెండు సార్లు రెడ్ సిగ్నల్ పడుతోందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.

సిగ్నల్ ఏర్పాటు చేయాలి



రద్దీ సమయాల్లో రోడ్డు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఖైత్లాపూర్ నుంచి పర్వత్‌నగర్ కొత్త రోడ్డులో బ్యాంక్ కాలనీలో స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ల సహకారంతో జనప్రియనగర్‌కు లింక్ రోడ్డు అయితే తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. కానీ పూర్తి స్థాయిలో డివైడర్‌ను తొలగిస్తే తమ కాలనీతో పాటు పర్వత్‌నగర్, గాయత్రీనగర్, తులసీ నగర్ కాలనీలకు బ్యాంక్ కాలనీ-జనప్రియ నగర్ వాసులకు ఇబ్బందులు తొలుగుతాయి.

- కొండం శ్రీనివాస్ రెడ్డి, జనప్రియ నగర్ అధ్యక్షుడు

బారికేడ్లతో ఇబ్బందులు



ట్రాఫిక్ ఒక్క సారిగా పెరిగిపోవడంతో ట్రాఫిక్ పోలీసులు ఎడాపెడా బ్యారికేడ్లను ఏర్పాటు చేశారు. దీనివల్ల మేలుకన్నా నష్టం ఎక్కువగా ఉంది. స్థానికులు రోడ్డు దాటాలంటే అర కిలో మీటరు ప్రయాణించాల్సి వస్తోంది. తద్వారా సమయం, ఇంధనం వృథా అవుతోంది. ఉదయం 8నుంచి 11గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 8 గంటల సమయంలో వాహనాల రద్దీని పరిగణించి ఆయా సమయాల్లోనే బారికేడ్స్ ఉంచి మిగతా సమయాల్లో తొలగిస్తే సమస్యను చాలా వరకు అరికట్టవచ్చు.

- బాబా జాహెద్ షరీఫ్, పర్వత్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు

కూకట్‌పల్లి మెట్రోస్టేషన్‌కు ఓమ్ని హాస్పిటల్ పేరు

- మెట్రో ఉద్యోగులు, ప్రయాణికులకు వైద్య పరీక్షల్లో రాయితీ



హెల్త్ చెకప్ లోగోను ఆవిష్కరిస్తున్న కేవీబీ రెడ్డి, సూర్యనారాయణరెడ్డి తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 7(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి మెట్రో స్టేషన్‌కు ఓమ్ని హాస్పిటల్స్‌గా నామకరణం చేయడం సంతోషంగా ఉందని హెచ్‌ఎంఆర్‌ఎల్ డైరెక్టర్ కేవీబీ రెడ్డి అన్నారు. అత్యాధునికమైన వసతులతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వైద్య సేవలు అందిస్తున్న ఓమ్ని హాస్పిటల్స్ మెట్రో స్టేషన్‌కు పేరు పెట్టుకోవడానికి ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. మంగళవారం ఇంకార్ గ్రూప్, ఓమ్ని హాస్పిటల్స్ చైర్మన్ సూర్యనారాయణరెడ్డితో కలిసి మెట్రో ప్రయాణికులు, ఉద్యోగులు, సిబ్బంది కోసం రూ.399కే హెల్త్ చెకప్ స్కీంను కూకట్‌పల్లి మెట్రోస్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆవిష్కరించారు. ఎమర్జెన్సీ సేవలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆపదలో ఉన్న వారికి తక్షణ వైద్య సేవలు అందిస్తామని ఓమ్ని హాస్పిటల్స్ ముందుకు రావడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో మెట్రో అధికారులు సుధీర్, మురళి, లోకేష్, ఓమ్ని హాస్పిటల్స్ డైరెక్టర్ పూర్ణిమారెడ్డి, సీఈవో దుర్గేష్, అంకిత్‌షా, డా.వారీష్, జీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 7(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.15, వంకాయ రూ.23, బెండకాయ రూ.45, పచ్చి మిర్చి రూ.40, బజ్జి మిర్చి రూ.23, కాకరకాయ రూ.45, బీరకాయ రూ.45, క్యాబేజీ రూ.15, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.35, గోబి పువ్వు రూ.25, దొండకాయ రూ.47, చిక్కుడు కాయ రూ.45, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.35, క్యాప్సికం రూ.43, ఆలుగడ్డ రూ.25, కీర రూ.35, దోసకాయ రూ.18, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.23, కంద రూ.60, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.44, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.37, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.40, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.10-12, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.200, అల్లం రూ.100, వెల్లుల్లి రూ.360, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.45, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.65, లోబా రూ.25, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు బుధవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు ముగ్గుల పోటీలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 7(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ కల్చరల్ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నాలుగోఫేజ్‌లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ గౌరవ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి తెలిపారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ముగ్గుల పోటీలు ఉంటాయని, విజేతలకు నగదుతో పాటు ప్రోత్సాహక బహుమతులు ఉంటాయన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అల్లాపూర్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ రాకేష్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. చెట్ల ట్రిమింగ్ పనుల నిమిత్తమం 11 కేవీ ఎస్‌బీఐ ఫీడర్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఉంటుదన్నారు. ఖైతలాపూర్ ఫ్లై-ఓవర్, బ్యాంక్ కాలనీ, ఆర్‌ఆర్‌ఆర్ బార్ అండ్ రెస్టారెంట్, తండాలోని ఓ ప్రాంతాల్లో ఉదయం 10:30 నుంచి 1:30 మధ్యాహ్నం వరకు అంతరాయం ఉంటుందని ఏఈ పేర్కొన్నారు.

అడ్డగుట్ట విద్యుత్ ఫీడర్ పరిధిలో..

హైదర్‌నగర్: అడ్డగుట్ట విద్యుత్ పీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1గంట వరకు వెస్ట్రన్‌హిల్స్, అడ్డగుట్ట రోడ్ నెంబర్ 1-7వరకు విద్యుత్ ఉండదని అధికారులు తెలిపారు. పద్మావతి విద్యుత్ పీడర్ పరిధిలో ఉదయం 10నుంచి 1గంటల వరకు పద్మావతినగర్, కేపీహెచ్‌బీ మెయిన్‌రోడ్, కళామందిర్ రోడ్, భాగ్యనగర్, అడ్డగుట్ట, శ్రీరామనగర్, ఆదిత్యనగర్, వెస్ట్రన్‌హిల్స్, శ్రీనివాసమ్, పద్మావతి, వినాయక, హెచ్‌ఎంటీహిల్స్‌లో విద్యుత్ ఉండదన్నారు.

10 నుంచి 1గంట వరక జలవాయువిహార్, ఆదిత్యనగర్, ప్రగతినగర్‌రోడ్, శ్రీరామనగర్, శ్రీప్రశాంత్‌నగర్, శ్రీకృష్ణనగర్, శుభోదయకాలనీ, అడ్డగుట్ట 1నుంచి 4ఫేజ్, భాగ్యనగర్ ఫేజ్-2, అర్జున్ థియేటర్‌రోడ్, జయనగర్, అరుణ సొసైటీ, కేపీహెచ్‌బీ మెయిన్‌రోడ్, సమతానగర్, శాతవాహననగర్‌లో విద్యుత్ ఉండదన్నారు.

ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు



విజేతలతో ఎస్‌హెచ్‌వో వెంకటేశ్వరరావు, న్యాయనిర్ణేతలు పాతూరి శ్వేత, శైలజ తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 7(ఆంధ్రజ్యోతి): శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కేపీహెచ్‌బీ మూడోఫేజ్ రమ్యగ్రౌండ్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమానికి కేపీహెచ్‌బీ పీఎస్ ఎస్‌హెచ్‌వో వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు నగదు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా పాతూరి శ్వేత, శైలజ వ్యవహరించగా ఐదుగురు విజేతలను ఎంపిక చేశారు. ముగ్గుల పోటీల్లో 68 మంది పాల్గొన్నారని తెలిపారు. ముగ్గు వేసిన ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేసినట్టు ఆ సంస్థ అధ్యక్షుడు కట్టా నరసింగరావు పేర్కొన్నారు.

నాలాపై ప్రహరీ పరిశీలన



ఫతేనగర్‌లో నాలాపై ప్రహరీని పరిశీలిస్తున్న కార్పొరేటర్ సతీష్ గౌడ్

ఫతేనగర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): నాగార్జున కాలనీ అక్షయ ఎన్‌క్లేవ్‌లో గత నెలలో నాలాపై ఉన్న చైన్ లింక్ మెష్ పడిపోవడంతో ఈ సమస్యను కార్పొరేటర్ సండాల సతీష్ గౌడ్ జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను కలిసి వివరించారు. నిత్యం వందలాదిగా విద్యార్థులు ఈ వంతెన మీదుగా స్కూళ్లకు వెళ్తుంటారని, వెంటనే దాన్ని పునరుద్ధరించాలని కార్పొరేటర్ సతీస్ కోరారు. సానుకూలంగా స్పందించిన జెడ్‌సీ రూ.12లక్షల 50వేలు మంజూరు చేసినట్టు తెలిపారు. ఈమేరకు కార్పొరేటర్ మంగళవారం జీహెచ్‌ఎంసీ అధికారి స్రవంతితో కలిసి నాలా పనులను పరిశీలించారు. కార్యక్రమంలో శశి బాగయ్య, సలాఉద్దీన్, ఈశ్వర్, శ్రవణ్, అబ్దుల్ మాలిక్ పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం



కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ఎండీ సలీం ఆధ్వర్యంలో మంగళవారం మూసాపేట్ ఆంజనేయనగర్ చౌరస్తాలో బీజేపీ మాజీ ఎంపీ రమేష్ బిదురి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని ఆ పార్టీ వెంటనే సస్పెండ్ చేయాలని నినదించారు. కార్యక్రమంలో ఎండీ మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.
- కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 7(ఆంధ్రజ్యోతి)

యువత మత్తుకు దూరంగా ఉండాలి



మూసాపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కూకట్‌పల్లి, జనవరి 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు, యువత మత్తుకు బానిస కాకూడదని, గంజాయి తాగరాదనీ కాంగ్రెస్ పార్టీ మూసాపేట డివిజన్ అధ్యక్షుడు అమీర్ అన్నారు. మంగళవారం మూసాపేట డివిజన్‌లో ప్రధాన రోడ్డులో మైనార్టీలతో కలిసి సే..నో డ్రగ్స్ బ్యానర్‌తో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత చదువుపై దృష్టి కేంద్రీకరించాలని, వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. మత్తుకు అలవాటు పడితే జీవితర నరకప్రాయంగా మారుతుందన్నారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ నియోజకర్గ అధ్యక్షుడు ఎండీ సలీం, మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఆరీఫ్, కూకట్‌పల్లి యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాయి ప్రణతి, బాలానగర్ అధ్యక్షుడు ఎండీ అర్షద్, రంగస్వామి, చంద్రశేఖర్, చందు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ శ్రీనుబాబు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం.. రోడ్డు ప్రమాదాలను నివారిద్దామని కూకట్‌పల్లి ఆర్టీఏ ఎంవీఐ శ్రీనుబాబు అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్‌లో మంగళవారం ఆటో, టిప్పర్ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. రవాణశాఖ మేడ్చల్ డీటీవో ఆదేశాల మేరకు ప్రమాదాల నివారణపై కరపత్రాలు పంపిణీ చేశారు. ఆర్టీఏ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



కూకట్‌పల్లి న్యూ గవర్నమెంట్ జూనియర్ కళాశాల విద్యార్థులకు మంగళవారం ట్రాఫిక్ రూల్స్‌పై కూకట్‌పల్లి ట్రాఫిక్ ఎస్‌హెచ్‌వో ముత్తు యాదవ్ అవగాహన కల్పించారు. ఓవర్ స్పీడ్, సిగ్నల్ జంప్ ఆడియో, వీడియోల ద్వారా విపులంగా వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య, సోషల్ యాక్టివిస్ట్ నిషా, ఫ్యాకల్టీ, తదితరులు పాల్గొన్నారు.
- కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 7(ఆంధ్రజ్యోతి)

పెరుగుతున్న నిఘా నేత్రం



సీసీటీవీ వ్యవస్థను ప్రారంభిస్తున్న పోలీస్ అధికారులు

బాలనగర్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): బాలనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజు కాలనీ ఇంటి యజమానులకు సీసీటీవీలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ నర్సింహరాజు ఆధ్వర్యంలో మంగళవారం బేతేసదా ప్రార్థన మందిరంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ వ్యవస్థను ఏసీపీ నర్సింహరాజు, సీఐ హనుమంతరావు కలిసి ప్రారంభించారు. ఈ సదస్సుకు అనేక మంది ఇంటి యజమానులు హాజరయ్యారు. ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తూ ఉంటే పోలీసులకు తెలపాలని, 100కు లేదా మొబైల్ నెం.9490617444కు డైల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 7(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలోని ధనలక్ష్మీ సెంటర్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభమైంది. బీసీఎఫ్ (బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్) ద్వారా కాగ్నిటివ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయగా.. దాన్ని ఆ కంపెనీ హెడ్ ములుపూరు ప్రణవి ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడంపై బీసీఎఫ్, కాగ్నిటివ్ సాఫ్ట్‌వేర్ కంపెనీకి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనారాజ కుమారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీఎఫ్ ప్రతినిధులు జిడ్డు సూర్య, కంచం వంశీ, జేనా అలీషా పాల్గొన్నారు.

వరదనీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

● శేరిలింగంపల్లి నియోజకవర్గంలో
మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సుడిగాలి పర్యటన

గచ్చిబౌలి, జనవరి 7(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న ముఖ్య సమస్యలు పరిష్కరించి ప్రజల అవసరాల నిమిత్తం అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం ఆమె శనివారం వెస్ట్‌జోన్ పరిధిలోని శేరిలింగంపల్లిలోని మియాపూర్, చందానగర్, శేరిలింగంపల్లి డివిజన్‌లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, అధికారులతో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. మియాపూర్ మక్తామహబూబ్‌పేట, కుడికుంట, పెద్దచెరువు, మియాపూర్ పటేల్‌చెరువు నుంచి చందానగర్‌లోని భవానీపురం వరకు ఉన్న నాలాను పరిశీలించారు. అనంతరం శేరిలింగంపల్లి నల్లగండ్ల కూరగాయల మార్కెట్, లింగంపల్లిలోని గోపిచెరువును పరిశీలించారు. అంతకు ముందు నల్లగండ్ల ఆర్‌ఓబీ వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. లింగంపల్లి ఆర్‌ఓబీ వద్ద నెలకొన్న వరదనీటి సమస్యకు శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామని, అందులో భాగంగానే రూ.4కోట్లతో బాక్స్ కల్వర్టు పనులు జరుగుతున్నాయని తెలిపారు. అధికారులు అభివృద్ధి పనులను గడువులోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని అన్నిచెరువులు, కుంటలను అభివృద్ధి చేయడంతో పాటు చెరువులను సుందరీకరించాలని ఆదేశించారు. చెరువులు, కుంటలు దుర్గంధంతో కంపు కొడుతున్నాయని, తాను మరోసారి నియోజకవర్గంలో పర్యటిస్తానని, ఆలోగా పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. పరిసర ప్రాంతాల నుంచి చెరువులు, కుంటల్లోకి మురుగునీరు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్యం సక్రమంగా జరగాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఫాగింగ్ సక్రమంగా చేయాలని, దోమల నివారణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. నియోజకవర్గంలో చాలా వరకు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి రోడ్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. వాహన దారులు ఫ్రీలెఫ్ట్‌లో వెళ్లేలా జరుగుతున్న పనులు వేగంగా పూర్తిచేయాలన్నారు. గుల్‌మొహర్‌పార్కు కాలనీ సిగ్నల్ వద్ద ట్రాఫిక్ సమస్యను ఆమె పరిశీలించారు. ఈ ప్రాంతంలో రోడ్డు వైండింగ్ చేసి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలన్నారు. అనంతరం జోనల్ కార్యాలయం ముందు ప్రధాన రహదారిపై రోడ్డు విస్తర్ణ పనులను పరిశీలించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు, శిఖం భూముల్లో నిర్మాణాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయని వాటిని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ భూముల్లో నిర్మాణాలకు అనుమతులు ఇవ్వరాదని, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డితో పాటు శేరిలింగంపల్లి, చందానగర్ ఉపకమిషనర్లు ముకుందారెడ్డి, మోహన్‌రెడ్డి, ఎస్‌ఈ శంకర్, ఈఈ దుర్గాప్రసాద్, డీఈ ఆనంద్‌తో పాటు కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజులరెడ్డి పాల్గొన్నారు.


లింగంపల్లి ఆర్‌ఓబీ వద్ద సమస్యను మేయర్ విజయలక్ష్మికి వివరిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


బాక్స్‌నాలా పనులు పరిశీలిస్తున్న మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే గాంధీ

ఈ నెల 25 నుంచి శేషగిరిరావు చిత్ర ప్రదర్శన

● సీఎంకు ఆహ్వానం అందజేసిన కమిటీ ప్రతినిధులు


కొండపల్లి శేషగిరిరావు గీసిన ఇందిరాగాంధీ చిత్రపటాన్ని సీఎం రేవంత్‌రెడ్డికి అందజేస్తున్న వేణు, చిత్రంలో శిల్పి రమణారెడ్డి


హైదరాబాద్ సిటీ, జనవరి 7(ఆంధ్రజ్యోతి): ప్రఖ్యాత చిత్రకారుడు, భారతీయ చిత్రకళా రంగంలో తెలుగు వారి ఖ్యాతిని చాటిన కొండపల్లి శేషగిరిరావు శతజయంత్యుత్సవం సందర్భంగా ఆయన కుంచె నుంచి జాలువారిన చిత్రాలతో ఈనెల 25 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకు స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేయనున్నట్టు నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో చిత్ర ప్రదర్శన ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా మంగళవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వానించినట్టు ప్రముఖ శిల్పి రమణా రెడ్డి, కొండపల్లి శేషగిరిరావు తనయుడు వేణుగోపాలరావు తెలిపారు. ఈ సందర్భంగా శేషగిరిరావు గీసిన ఇందిరాగాంధీ చిత్రపటాన్ని రేవంత్‌రెడ్డికి బహూకరించారు.

చెరువులను శుభ్రం చేయాలి: బీఆర్‌ఎస్


మసీద్‌బండలోని గోపిచెరువును పరిశీలిస్తున్న రవియాదవ్

గచ్చిబౌలి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లిలో చెరువుల నిర్వహణను ప్రభుత్వ పెద్దలు, నాయకులు, అధికారులు పూర్తిగా గాలికి వదిలేశారు. ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రేటర్ హైదరాబాద్ బీఆర్‌ఎస్ మాజీ ఉపాధ్యక్షుడు మారబోయిన రవియాదవ్ అన్నారు. మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి లింగంపల్లి, మసీద్‌బండలో ఉన్న గోపిచెరువు, చాకలివానికుంట, కుడికుంటలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెరువులు, కుంటల్లో గుర్రపుడెక్క పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోందన్నారు. కాలనీలు, బస్తీల నుంచి వచ్చే మురుగునీరు చెరువులోకి వదలడంతో మురుగు పేరుకుపోతుందన్నారు. ఫలితంగా సమీప కాలనీల్లో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని అన్నారు. సంబంధిత జీహెచ్‌ఎంసీ అధికారులు నివారణ చర్యలు చేపట్టడం లేదన్నారు. కాలనీలు, బస్తీలో ఫాగింగ్ చేయడం లేదని, ఈ విషయమై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. పరిస్థితి ఇలానే ఉంటే జీహెచ్‌ఎంసీ కార్యాలయం ముందు ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి నిధులు కేటాయించాలి


డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని జడ్‌సీ ఉపేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ నాగేందర్ యాదవ్

గచ్చిబౌలి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. తారానగర్, లింగంపల్లి పాతగ్రామం, పాపిరెడ్డికాలనీ, రాజీవ్‌స్వగృహ, నెహ్రూనగర్, మసీద్‌బండలోని వడ్డెరబస్తీ, గచ్చిబౌలి పాతగ్రామాల్లో అంతర్గత రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నాయని వాటి స్థానంలో సీసీరోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన


ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ కేటీఆర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించేందుకు నిర్వహిస్తున్న సర్వేను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులు వారి ఇళ్ల వద్దకు వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారన్నారు. లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా యాప్‌లో వివరాలు అప్‌లోడ్ చేయాలని అధికారులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో స్థానికులు సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, జిల్లా గణేష్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, వెంకటేష్, షకీల్‌మున్నా, నరసింహులు, గౌస్, యాకుబ్, అలీ పాల్గొన్నారు.

కార్పొరేటర్ పాదయాత్ర


డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

హైదర్‌నగర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని రిక్షాపుల్లర్స్ కాలనీ, రామకృష్ణనగర్‌లో వివిధ విభాగాలకు చెందిన అధికారులతో కలిసి కార్పొరేటర్ రోజాదేవి పాదయాత్ర చేశారు. ఇందిర ఇళ్ల సర్వే, శానిటేషన్, సీవరేజ్, ఎలక్ట్రికల్ సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు ఇప్పుడు సర్వే చేసే డేటాలో ఉండటం లేదని, అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ పీరునాయక్, వాటర్‌వర్క్స్ మేనేజర్ ప్రియాంక, కాలనీ సభ్యులు గిరిబాబు, భద్రయ్య, లింగయ్య, కృష్ణ, మల్లేష్, మధు, ప్రవీణ్, జగదీష్‌గౌడ్, కిరణ్, రవి, నవీన్, రవీందర్‌రావు, మోహన్‌చారి తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ మేధస్సుతో వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు

ఏఐజీ ఆస్పత్రిలో ఏఐ సదస్సులో డాక్టర్ డి.నాగేశ్వర్ రెడ్డి


ఏఐజీ ఆస్పత్రిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్ హెల్త్‌కేర్ 2.0 సదస్సును ప్రారంభిస్తున్న డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, జయేష్ రంజన్

హైదరాబాద్ సిటీ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): వైద్య, ఆరోగ్య సంరక్షణలో కృత్రిమ మేధస్సు పరిజ్ఞానం విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తోందని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రోగులకు మెరుగైన సేవలను అందించడం ఏఐ కీలకంగా మారిందని ఏఐజీ ఆస్పత్రుల చైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని ఏఐజీ ఆస్పత్రిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్ హెల్త్‌కేర్ 2.0 సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్య సేవలను అందించే విధానంలో కృత్రిమ మేధస్సు ఎలాంటి విప్లవాత్మక మార్పులు తీసుకొస్తుందో తెలియజేసేందుకు ఈ సదస్సును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. కృత్రిమ మేధస్సు పరిజ్ఞానంతో ఆరోగ్య సేవలను మరింత మెరుగుపర్చమే లక్ష్యంగా వైద్య నిపుణులతో కలిసి పనిచేస్తున్నామన్నారు. ఆరోగ్య రంగంలోని సంక్లిష్టమైన సమస్యలకు సరైన పరిష్కార మార్గాలను కనుగొనడానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నిపుణులు, స్థానిక భాగస్వాములతో కలిసి పనిచేయడం తమకు గర్వ కారణంగా ఉందని నాగేశ్వర్‌రెడ్డి చెప్పారు. ఈ సదస్సులో ఏఐజీ ఆస్పత్రి కృత్రిమ మేధస్సును సాంకేతికతను ఉపయోగించి దేశీయంగా అభివృద్ధి చేసిన కొత్త కొలనోస్కోపీ పరికరాన్ని ప్రదర్శించారు. ఈ పరికరం కొలనోస్కోపీ పరీక్షను మరింత సులభతరం చేస్తుందని సెంటర్ ఫర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ రాకేష్ కలపాలా వివరించారు. ఏఐజీ ఆస్పత్రుల డైరెక్టర్ డాక్టర్ జీ.వి.రావు మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై నిర్వహించిన సదస్సుకు ఐఎస్‌బీ, ఐఐటీ హైదరాబాద్, ట్రిపుల్ ఐటీ హైదరాబాద్, టీ హబ్, నాస్కామ్, హైసియా వంటి సంస్థలు ఈ సదస్సుకు మద్దతు తెలిపాయన్నారు. ఇలాంటి సదస్సుల ద్వారా ఆరోగ్య రంగంలో కొత్త ఆవిష్కరణలకు ప్రధాన వేదికగా మారుతుందన్నారు. ఏఐజీ ఆస్పత్రులలో కృత్రిమ మేధస్సును ఉపయోగించి రోగ నిర్ధారణ, చికిత్సలను మరింత సులభతరం చేయడంతో పాటు ఆస్పత్రిలోని ఇతర పనులను ఆటోమేట్ చేయాలని తాము భావిస్తున్నామని తెలిపారు. సదస్సులో ఐటీ, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్, డిప్యూటీ సెక్రెటరీ భవేష్ మిశ్రా, ఏఐజీ ఆస్పత్రి చీఫ్ టెక్నాలజీ, ప్రొడక్ట్ ఆఫీసర్ కింజల్ సక్సేనాలతో పాటు ఐటీ రంగం, వైద్య రంగం నిపుణులు పాల్గొన్నారు.

ఐటీ రంగంలో తెలంగాణ ముందంజ: మంత్రి శ్రీధర్‌బాబు

ఏఐజీ ఆస్పత్రి నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్ హెల్త్‌కేర్ 2.0 సదస్సును ఉద్దేశించి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు తన సందేశాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ సాంకేతిక రంగంలో ఎంతో ముందుందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్ హెల్త్‌కేర్ 2.0 వంటి కార్యక్రమం దీనికి మంచి ఉదాహరణ అని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో కృత్రిమ మేధస్సును ఉపయోగించి రోగులకు మెరుగైన చికిత్స అందించడంలో ఏఐజీ ఆస్పత్రి ముందంజలో ఉందన్నారు.

చిరంజీవిని కలిసిన ఏపీటీఏ సభ్యులు


మెగాస్టార్ చిరంజీవిని కలిసిన ఏపీటీఏ సభ్యులు

ఖేల్‌కాలనీ, జనవరి7(ఆంధ్రజ్యోతి): అమెరికన్ తెలుగు ప్రోగ్రెసివ్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం మెగాస్టార్ చిరంజీవిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శేరిలింగంపల్లి, పటాన్‌చెరు నియోజకవర్గాల శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం అధ్యక్షుడు, ఏపీటీఏ సభ్యుడు అరవ రామకృష్ణ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు చిరంజీవిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అసోసియేషన్ చేపట్టిన కార్యక్రమాలకు సూచనలు, సలహాలతోపాటు సహకారం అందించాలని కోరారు.

ఇజ్జత్‌నగర్ ప్రాథమిక పాఠశాలకు లైబ్రరీ సౌకర్యం


ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి కిట్‌ను అందజేస్తున్న తన్వీ కొడాలి

హైదరాబాద్ సిటీ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి పరిధిలోని ఎం.పీ ప్రైమరీ స్కూల్‌కు ఓక్రిడ్జ్ ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని తన్వీ కొడాలి లైబ్రరీ సౌకర్యాన్ని కల్పించింది. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రీడింగ్ అండ్ అకాడమిక్ ఇంప్రూవ్‌మెంట్ త్రూ స్కూల్ లైబ్రరీస్(రైజ్-ఆర్ఏఐఎస్ఈ) ప్రాధాన్యంపై వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని తన్వీ కొడాలి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక కిట్‌ను అందజేశారు. స్వచ్ఛంద సంస్థ ఎస్‌ఆర్‌టీ ఫౌండేషన్ నిర్వహిస్తున్న రైజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తన వంతు సాయంగా పేద విద్యార్థులకు, ప్రభుత్వ పాఠశాలలకు సహాయాన్ని అందిస్తోంది. కార్యక్రమంలో పి.వెంకటేశ్వర్లు, ఎస్.రాజమౌళి, వైస్వప్న కుమార్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

వరదనీటి కాల్వ పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

హైదర్‌నగర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట రోడ్డు హోలిస్టిక్ హాస్పిటల్ వద్ద జరుగుతున్న వరదనీటి కాల్వ పనులను జీహెచ్‌ఎంసీ, వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అధికారులు, ప్రజల సహకారంతో పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. పలు కాలనీల ప్రజల నుంచి వచ్చిన వినతుల మేరకు ప్రత్యేక చొరవతో వరద నీటి కాల్వ పనులు చేపట్టామని, నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేస్తామన్నారు. అత్యవసర సమస్యలు ఉన్నచోట వెంటనే పనులు చేయించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని, ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. మెరుగైన ప్రజాజీవనానికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ రాజీవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ ఇన్‌చార్జి డీజీఎం శంషీర్, మేనేజర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్షత్రియ సమాజ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట, కూకట్‌పల్లి క్షత్రియ సమాజ్ క్యాలెండర్‌ను, హైదర్‌నగర్, అడ్డగుట్ట భాగ్యనగర్, ఎల్లమ్మబండ టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ క్యాలెండర్‌ను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మంగళవారం ఆవిష్కరించారు. క్షత్రియ సమాజానికి అన్నిరకాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, నాయకులు సంజీవరెడ్డి, చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నరేష్, క్షత్రియ సమాజ్ సభ్యులు, మెకానిక్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

'యువత మత్తుకు దూరంగా ఉండాలి'

కూకట్‌పల్లి, జనవరి 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు, యువత మత్తుకు బానిస కాకూడదని, గంజాయి తాగరాదనీ కాంగ్రెస్ పార్టీ మూసాపేట డివిజన్ అధ్యక్షుడు అమిర్ అన్నారు. మంగళవారం మూసాపేట డివిజన్‌లో ప్రధాన రోడ్డులో మైనార్టీలతో కలిసి సే.నో డ్రగ్స్ బ్యానర్‌తో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత చదువుపై దృష్టి కేంద్రీకరించాలని, వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. మత్తుకు అలవాటు పడితే జీవితర నరకప్రాయంగా మారుతుందన్నారు. కాంగ్రెస్ నియోజకర్గ అధ్యక్షుడు ఎండీ సలీం, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 7(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలోని ధనలక్ష్మీ సెంటర్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభమైంది. బీసీఎఫ్ (బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్) ద్వారా కాగ్నిటివ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయగా.. దాన్ని ఆ కంపెనీ హెడ్ ములుపూరు ప్రణవి ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడంపై బీసీఎఫ్, కాగ్నిటివ్ సాఫ్ట్‌వేర్ కంపెనీకి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనారాజకుమారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీఎఫ్ ప్రతినిధులు జిడ్డు సూర్య, కంచం వంశీ, జేనా అలీషా పాల్గొన్నారు.

ట్రాఫిక్ అంతరాయానికి చెక్!


శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న పనులు

గచ్చిబౌలి, జనవరి 7(ఆంధ్రజ్యోతి): ఐటీహబ్‌గా పేరుగాంచిన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటోంది. తరుచూ పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. వాహనదారులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకొని రోడ్లపైనే పడిగాపులు కాయాల్సివస్తోంది. ప్రయాణికులు, ప్రజల ఇబ్బందులను గుర్తించిన జీహెచ్‌ఎంసీ అధికారులు ముందుగా నియోజకవర్గంలోని ప్రధాన కూడళ్లను విస్తరించే ప్రక్రియకు పూనుకున్నారు. జోనల్ కార్యాలయం చౌరస్తా, ట్రిపుల్ ఐటీ చౌరస్తా, హఫీజ్‌పేట చౌరస్తా, కొండాపూర్, గచ్చిబౌలి తదితర ప్రాంతాల్లో ఉన్న చౌరస్తాలను ఇప్పటికే అభివృద్ధి పనులు ప్రారంభించారు. పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి.

అధికారుల సమన్వయ లోపం..

చౌరస్తాల్లో జరుగుతున్న రోడ్డు విస్తర్ణ, సుందరీకరణకు అటంకంగా మారిన విద్యుత్ స్తంభాలు, వాటర్ పైపులైన్ల తొలగింపు వంటి పనులు సక్రమంగా జరగక పోవడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ చౌరస్తాల వద్ద ట్రాఫిక్ సమస్య జఠిలమవుతోంది. మెట్రో వాటర్‌వర్క్స్ అధికారుల సహకారం లేనిదే ఈ పనులు ముందుకు సాగవని తెలుస్తోంది. జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని పనులు జరిగేలా చూస్తే ముందుకు సాగే అస్కారం ఉంది. ఆ దిశగా జీహెచ్‌ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రారంభించిన పనులు అనుకున్న సమయంలో పూర్తికావచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు ఆగిపోయిన పనులతో వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి నిలిచిపోయిన పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

● శేరిలింగంపల్లిసర్కిల్ పరిధిలో చౌరస్తాల విస్తర్ణ పనులు ఆలస్యం అవుతున్నయనేది వాస్తవం. విద్యుత్, వాటర్ వర్క్స్ అధికారులతో జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి మాట్లాడారు. అందరిని సమన్వయం చేసుకుని పనులు పూర్తిచేస్తాం. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా, వాహన దారులకు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటాం.
- ఉపకమిషనర్ ముకుందారెడ్డి, శేరిలింగంపల్లి సర్కిల్

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హైదర్‌నగర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): అడ్డగుట్ట విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వెస్ట్రన్‌హిల్స్, అడ్డగుట్ట రోడ్ నంబర్ 1-7 వరకు విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు. పద్మావతి విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు పద్మావతినగర్, కేపీహెచ్‌బీ మెయిన్‌రోడ్, కళామందిర్ రోడ్, భాగ్యనగర్, అడ్డగుట్ట, శ్రీరామనగర్, ఆదిత్యనగర్, వెస్ట్రన్ హిల్స్ శ్రీనివాసమ్, పద్మావతి, వినాయక, హెచ్‌ఎంటీహిల్స్‌లో విద్యుత్ ఉండదన్నారు. 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి వరకు జలవాయువిహార్, ఆదిత్యనగర్, ప్రగతినగర్‌రోడ్, శ్రీరామనగర్, శ్రీప్రశాంత్‌నగర్, శ్రీకృష్ణనగర్, శుభోదయ కాలనీ, అడ్డగుట్ట 1 నుంచి 4వ ఫేజ్, భాగ్యనగర్ ఫేజ్-2, అర్జున్ థియేటర్‌రోడ్, జయనగర్, అరుణ సొసైటీ, కేపీహెచ్‌బీ మెయిన్‌రోడ్, సమతానగర్, శాతవాహననగర్‌లో విద్యుత్ ఉండదన్నారు.

● రాయదుర్గం: టింబర్‌లేక్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 10 నుంచి 1గంట వరకు టింబర్‌లేక్ కాలనీ, కిమ్స్‌హాస్పటల్, హోండా షోరూం ప్రాంతంలో విద్యుత్ ఉండదని అధికారులు తెలిపారు. టెలికాంనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకు మహిళా మండలి లైన్, గాయత్రినెస్ట్, ఆర్‌టీటీసీ ఎల్, టీ పార్క్, సాయిబాబా ఆలయం, టెలికాంనగర్‌లో విద్యుత్ ఉండదన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

● హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు

గచ్చిబౌలి, జనవరి 7(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని, కాపాడాల్సిన అధికారులు అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్నారని శేరిలింగంపల్లి మదర్‌సేవా సమితి చైర్మన్ బద్దం కొండల్‌రెడ్డి ఆరోపించారు. అక్రమ నిర్మాణాలను వెంటనే అరికట్టాలని హైడ్రా కమిషనర్‌కు ఆయన ఫిర్యాదు చేశారు. హైడ్రా కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఈ మేరకు కమిషనర్ రంగనాథ్‌కు తెలిపారు. మియాపూర్, మాదాపూర్, హఫీజ్‌పేట, చందానగర్ తదితర ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు మాయమౌతున్నాయని, బఫర్‌జోన్‌లో అధికారులు ఇష్టానుసారంగా అనుమతులు ఇస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు రోజురోజుకు మాయమౌతున్నాయని, అరికట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వివరించారు. అక్రమ నిర్మాణాలు జరిగినట్లు ఆధారాలు ఉంటే వెంటనే తొలగిస్తామని రంగనాథ్ చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు.

దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

గచ్చిబౌలి, జనవరి 7(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ కార్యకర్తలు రాష్ట్ర బీజేపీ కార్యాలయంపై దాడి చేయడం హేయమైన చర్యని బీజేపీ యువమోర్చ నాయకులు చంద్రమోహన్ ఖండించారు. ఢిల్లీలో బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎంపీపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడానికి నిరసనగా హైదరాబాద్ నగరంలో ఉన్న బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడిని చంద్రమోహన్ ఖండించారు. ఇలాంటి చర్యలకు కాంగ్రెస్ పార్టీ పూనుకోవడం విడ్డూరమన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా కాంగ్రెస్ పెద్దలు నివారించాలన్నారు. ఎక్కడో జరిగిన సంఘటనకు బీజేపీ కార్యాలయం దాడిచేయడం సరికాదని, ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేయాలని కాని ఇలాంటి దాడులు సరికాదన్నారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


సంజీవయ్యనగర్‌లో సర్వే చేస్తున్న రిసోర్స్ పర్సన్

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే

కుత్బుల్లాపూర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని సంజీవయ్యనగర్, వాజ్‌పాయినగర్, ప్రసూననగర్ తదితర ప్రాంతాల కాలనీల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతోంది. ప్రజాపాలనలో భాగంగా సమగ్ర కుటుంబ సర్వే చేసి ప్రజల నుంచి వివరాలను సేకరించిన విషయం తెలిసిందే. అయితే వివరాల సేకరణలో ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను తెలుసుకునేందుకు అధికారులు ఇటీవల సర్వే ప్రారంభించారు. రిసోర్స్ పర్సన్స్, ఎస్ఎఫ్ఏలు, ఇతర శాఖల సిబ్బంది దరఖాస్తుదారుల ఇంటికి స్వయంగా వెళ్లి అన్ని వివరాలను తెలుసుకుని పేర్లను నమోదు చేసుకుంటున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గాజులరామారం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం ఉషాముళ్లపూడి సబ్‌స్టేషన్ పరిధిలో 11కేవీ ఫీడర్లలో చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 11 నుంచి 2 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు ఏఈ చైతన్య భార్గవ్ ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే 11 నుంచి 2 గంటల వరకు గాజులరామారం గ్రామం, శివసాయిహిల్స్, దేవేందర్‌నగర్, బతకమ్మబండ, నర్సింహబస్తీ, పోచమ్మబస్తీ, కట్టమైసమ్మబస్తీ, వీనస్ రాక్ ఎన్‌క్లేవ్, ఆర్‌వీఎస్ఆర్‌నగర్, తహశీల్దార్ ఆఫీస్ లైన్లలో సరఫరా ఉండదు. అదేవిధంగా 2 నుంచి 5 గంటల వరకు ఖైసర్‌నగర్, లాల్‌సాబ్‌గూడ, శివాలయం రోడ్డు, ఏరోనగర్, డబుల్ బెడ్రూం ఖైసర్‌నగర్, సాబేర్‌నగర్‌లలో విద్యుత్ ఉండదని తెలిపారు.

జాతరకు ఘన ఏర్పాట్లు

- జనవరి 17 నుంచి 25 వరకు చిత్తారమ్మదేవి జాతర
- ఈ సంవత్సరం స్వర్ణోత్సవ ప్రత్యేకం
- భారీగా పాల్గొననున్న భక్తులు

షాపూర్‌నగర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): కోరిన కోర్కెలు తీర్చేతల్లి గాజులరామారం శ్రీచిత్తారమ్మదేవి జాతర ప్రతి సంవత్సరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. గాజులరామారం గ్రామంలో కొలువై ఉన్న చిత్తారమ్మదేవి ఈ ప్రాంత ప్రజలకు ఇలవేల్పుగా వెలుగొందుతోంది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం అమ్మవారి స్వర్ణోత్సవ జాతరను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. జాతరకు కుత్బుల్లాపూర్ నుంచే కాకుండా నగర నలుమూలల నుంచి, తెలంగాణలోని పలు జిల్లాల నుంచి భక్తులు వస్తారు. ఈ సంవత్సరం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణోత్సవాల జాతర జనవరి 17 నుంచి 25 వరకు నిర్వహిస్తుండటం చెప్పుకోతగ్గ విషయం ఆదివారం అమ్మవారి ప్రధాన జాతర నిర్వహిస్తున్నామని దేవాలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్యగౌడ్ తెలిపారు.

ఆలయ చరిత్ర

పూర్వం ఈ ప్రాంతం చెట్లు, గుట్టలతో జనసంచారం లేకుండా ఉండేది. 50 సంవత్సరాల క్రితం స్థానికంగా ఉండే కొంతమంది యువకులు ఇక్కడ ఆడుకొంటుండగా వారికి అమ్మవారి చిన్న ప్రతిమ తారసిల్లిందని, వారు అక్కడే అమ్మవారి ప్రతిమను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. అప్పటి నుంచి వారితో పాటు గాజులరామారం గ్రామస్థులు కూడా వచ్చి పూజలు చేయడం ప్రారంభించారు. తొలుత ఒకరోజుగా ప్రారంభమైన జాతర తర్వాత మూడు, నాలుగురోజులుగా ఇలా పెంచుకొంటూ ప్రస్తుతం ఎనిమిదిరోజులపాటు జాతరను నిర్వహిస్తున్నారు.


దేవాలయ గోపురం


చిత్తారమ్మదేవి

ఒక్కో రోజు ఒక్కో పూజ

ప్రతి సంవత్సరం జనవరి మూడవారంలో నిర్వహించే అమ్మవారి జాతర ఎనిమిదిరోజుల పాటు కన్నుల పండువగా నిర్వహిస్తారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జాతరలో ఒక్కోరోజు ఒక్కో రకమైన పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి పెద్దఎత్తున భక్తులు పాల్గొననున్నారు. ప్రధాన జాతరలో ఉదయం మూడు గంటల నుంచే భక్తులు మొక్కుకున్న మొక్కులు చెల్లించు కొంటారు. ఈ జాతర నగరంలోని రెండవ అతి పెద్ద జాతరగా ప్రసిద్ధి చెందింది.

వైభవంగా స్వర్ణోత్సవాల జాతర



ఈ సంవత్సరం అమ్మవారి జాతరకు ప్రత్యేకత ఉంది. ఈ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొంటున్నాం. ఎనిమిది రోజుల పాటు నిర్వహించే జాతరకు వేలాదిగా భక్తులు తరలివస్తారు. జాతరలో అసాంఘిక కార్యకలాపాలకు చోటులేకుండా పోలీసులు గట్టి నిఘాను ఏర్పాటుచేస్తున్నారు. జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులకు పాత్రులు కాగలరు.

\- అంతయ్య గౌడ్,
ఆలయ కమిటీ చైర్మన్

బందోబస్తు

జాతరలో ఎటువంటి అసాంఘిక ఘటనలు జరుగకుండా జీడిమెట్ల పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక టాయిలెట్స్, తాగునీటి వసతి కల్పిస్తున్నారు. జాతరకు వచ్చేవారి కోసం సికింద్రాబాద్ నుంచి గుడి వరకు జీడిమెట్ల బస్సు డిపో నుంచి అరగంటకు ఒక బస్సును నడపనున్నారు.

అక్రమంగా షెడ్ల నిర్మాణం


చింత చెరువు ఎదురుగా నిర్మాణంలో ఉన్న షెడ్డు


నిర్మాణంలో ఉన్న అనుమతి లేని షెడ్డు పక్కనే వెలిసిన మరో రెండు షెడ్లు

దుండిగల్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, డీపోచంపల్లి ప్రధాన రహదారిలో చింత చెట్టుకు ఎదురుగా కనీస అనుమతులు లేని షెడ్లు విచ్చలవిడిగా వెలిశాయి. ఈ విషయం అధికారుల దృష్టికి వచ్చినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గండిమైసమ్మ చౌరస్తా మొదలుకొని డీపోచంపల్లికి వెళ్లే రోడ్డులో విద్యుత్ సబ్-స్టేషన్‌కు ఎదురుగా ఒక భారీ షెడ్డు వెలిసింది. అలాగే వాటికి ఎదురుగా ఉన్న మరో మూడు షెడ్లు, మరొకటి నిర్మాణంలో ఉంది. వాస్తవంగా ఈ భూములు స్థానిక రాజకీయ పార్టీ నాయకులకు చెందినవి కాబట్టి, తమను ఎవరూ ఏమి చెయ్యలేరు అనే కోణంలో కనీసం అనుమతులు లేకుండా బాహాటంగా షెడ్లు నిర్మిస్తున్నారు. అడ్డుకోవలసిన అధికారులు, సిబ్బంది, పలు పార్టీలకు చెందిన నాయకుల కుటుంబాలకు చెందిన కావడంతో వాటిపై చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేస్తున్నారు. దీంతో అధికారుల తీరుపై స్థానికులు మండి పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ అనుమతులు లేని షెడ్లపై చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

చర్యలు తీసుకుంటాం



మున్సిపల్ పరిధిలోని డీపోచంపల్లి రోడ్డులో ఈ మధ్య కాలంలో అనుమతి లేని షెడ్లు వెలిసినట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇతర కారణాలు వల్ల చర్యలు తీసుకోవడంలో ఆలస్యం జరిగింది. వీటిని గుర్తించి, అవసరమైతే పోలీసుల బందోబస్తుతో నేలమట్టం చేయిస్తామని ఆయన అన్నారు. ఎంతటి రాజకీయ నాయకులైన వదిలిపెట్టేది లేదని తెలిపారు.

\- కె.సత్యనారాయణ,
మున్సిపల్ కమిషనర్, దుండిగల్

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు


ఫ్యూజ్ బాక్సు వద్ద కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు

కుత్బుల్లాపూర్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ప్రసూనగర్‌లోని సీనియర్ సిటిజన్ భవనానికి ఎడమవైపు రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. కానీ ఫ్యూజ్ బాక్సులను తక్కువ ఎత్తులోనే ఏర్పాటు చేశారు. గతవారం క్రితం ఫ్యూజ్ బాక్సులో మంటలు చెలరేగడంతో స్థానిక యువకులు మట్టితో మంటలను ఆర్పివేసి ప్రమాదాన్ని అడ్డుకున్నారు. ఈ విషయమై స్థానికులు ఫిర్యాదు చేసినా విద్యుత్ అధికారులు ఇప్పటివరకు రాలేదని తెలుస్తోంది. ఫ్యూజ్ బాక్సుకు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు బయటకు వేలాడుతూ ప్రమాదకరంగా కన్పిస్తున్నాయి. నిత్యం రాకపోకలు సాగించే ప్రాంతంలో ఇలా ఏర్పాటు చేయడం ఏమిటని స్థానికులు అంటున్నారు. ప్రమాదవశాత్తు అనుకోకుండా ఎవరైనా ఆ తీగలను తాకి ప్రమాదానికి గురైతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాలు జరుగకముందే మరమ్మతులు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.


వరప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారాలు అందుకుంటున్న అధ్యాపకులు

తెలుగు విశ్వ విద్యాలయానికి ఎక్సలెంట్స్ అవార్డులు

దుండిగల్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం తెలంగాణాలోని అన్ని విశ్వ విద్యాలయాలకన్నా విభిన్నమైందని శాంత బయోటిక్ అధినేత డాక్టర్ వరప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం నోవాటెల్ హోటల్లో హైబిజ్ టీవి నిర్వహించిన ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు 2024ను విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య నిత్యానందం వరప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంప్రదాయ విశ్వ విద్యాలయం తెలుగు భాష, సంస్కృతి విశ్వవ్యాప్తంగా చేయాలన్న దృడసంకల్పంతో పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో యూని వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య హన్మంతరావు, మల్లారెడ్డి, డాక్టర్ సీహెచ్ ప్రీతిరెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు బి.నర్సయ్యగౌడ్, ప్రముఖ విద్యారంగ నిపుణులు పాల్గొన్నారు.

చైనా మాంజా విక్రేత అరెస్టు

గాజులరామారం. జనవరి 7 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా, దొంగచాటుగా చైనా మాంజా విక్రయిస్తున్న వ్యాపారిని సూరారం పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. సీఐ భరత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సూరారం రాజీవ్ గృహకల్పలోని బ్లాక్ నంబర్ 71లో నివాసముండే ఎం.డీ. నసీదు చైనా మాంజాను దొంగచాటుగా విక్రయిస్తుండటంతో స్థానికులు సూరారం పోలీసులకు సమాచారం అందించారు సమాచారం అందుకున్న పోలీసులు అతని ఇంటిపై దాడి చేసి మాంజాను స్వాధీనం చేసుకొని నజీర్‌పై కేసు నమోదు చేశారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం


మృతదేహం

పేట్‌బషీరాబాద్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపల్‌లో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కొంపల్లి మున్సిపల్‌లోని అనూ ఫర్నిచర్ ఎదురుగా ఫ్లైఓవర్ రోడ్డులో 40 నుంచి 45 మధ్య వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి చనిపోయి ఉన్నట్లు 100 డయల్ ద్వారా పేట్‌బషీరాబాద్ పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతుని గురించి ఆరా తీసినా ఎటువంటి ఆధారాలు తెలియలేదు. దీంతో పోలీసులు గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అతడిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతోనే చనిపోయి ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి దేహంపై వైట్ డిజైన్ షర్టు, బ్లాకలర్ జీన్స్ ఉన్నాయని, ఎవరైనా అతని సమాచారం తెలిస్తే 9490617229, 8712663248, 8712568384 నంబర్లకు తెలియజేయాలన్నారు.

నిధుల కోసమేనా..?

- కొంపల్లి అపర్ణలో రాత్రికి రాత్రే సీసీ రోడ్డు నిర్మాణం

పేట్ బషీరాబాద్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస్‌నగర్‌లో సంవత్సరాల తరబడి సీసీ రోడ్లు వేయాలని కౌన్సిలర్లు మొరపెట్టుకున్నా వేయలేదు. కానీ అపర్ణ ఫామ్ గ్రో ఫేజ్-3లో మాత్రం సోమవారం రాత్రికి రాత్రి రోడ్లు ఎలా వేశారని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై అధికారులను నిలదీయగా తమకు తెలియదని మున్సిపల్ కమిషనర్, డీఈ, ఏఈలు స్పష్టం చేశారని నాయకులు ఆరోపించారు. కొంపల్లిలో ఎన్నో బస్తీలున్నాయని, సమస్యలను పరిష్కరించాలని కోరినా పట్టించుకోని అధికారులు ఉన్నత వర్గాలకు ఇళ్లుంటే చాలన్నట్లు రోడ్లు వేయాల్సిందేనా..? అని ప్రశ్నించారు. 420 మీటర్ల పొడవు 20 ఫీట్ల వెడల్పు, 6 ఇంచుల ఎత్తుతో ఈ రోడ్డు వేశారన్నారు. సుమారు రూ.20 లక్షల ప్రజాధనాన్ని అధికారులకు తెలియకుండా ఎవరు వేస్తారని నిలదీశారు.

మున్సిపల్‌లో ఇలాంటి కార్యక్రమాలు జరుగుతున్నా అధికారులకు తెలియదనడం విడ్డూరంగా ఉందన్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజిరెడ్డి, ఉదయ్ కుమార్, జనార్ధన్‌రెడ్డి, శివాజీ, సతీష్ సాగర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బైరి ప్రశాంత్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, ఖదీర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం

దుండిగల్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): గ్రానిల్స్ ఇండియా, ఏఐజీ ఆస్పత్రి సహకారంతో దుండిగల్ మున్సిపాలిటీ గాగిల్లాపూర్ వార్డు కార్యాలయం వద్ద రొమ్ము క్యాన్సర్‌పై మంగళవారం ఉచిత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లావ్యాప్తంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఈ కార్యక్రమాన్ని విస్తరింపజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సామాజిక, ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా మహిళలందరికీ రొమ్ము క్యాన్సర్ నివారణ, ఆరోగ్య సంరక్షణను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నట్లు మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రఘునాధస్వామి అన్నారు. రొమ్ము క్యాన్సర్ క్లీనింగ్ సేవలను జిల్లావ్యాప్తంగా ప్రతీ గ్రామంలో నిర్వహించడానికి ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం గ్రానిల్స్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చిగురుపాటి ఉమా రొమ్ము క్యాన్సర్ ప్రాముఖ్యతను వివరించి చెప్పారు. దీనిపై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, 40 సంవత్సరాలు పైబడిన మహిళలకు ఇది ప్రభావితం చేస్తున్నప్పటికీ, యువతుల్లో కూడా ఇలాంటి కేసులను చూస్తున్నామని అన్నారు. కాబట్టి మహిళలంతా అప్రమత్తంలో ఉండి సకాలంలో చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిరల్ శంభీపూర్ కృష్ణ, గాగిల్లాపూర్ కౌన్సిలర్ కుంటి అరుణా నాగరాజు, కొర్రా శంకర్‌నాయక్, స్థానిక నాయకులు సుధాకరెడ్డి, భరత్‌కుమార్ ఏఐజీ ఆస్పత్రి డాక్టర్ ప్రజ్ఞ, స్థానిక ఉపాధ్యాయులు, డాక్టర్లు ఉన్నారు.



అవగాహన కార్యాక్రమంలో పాల్గొన్న నిర్వాహకులు

బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి : బీజేపీ

పేట్‌బషీరాబాద్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి సభలో చేసిన బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని నాయకులు కోరారు. మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ, ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి పి.సతీష్ సాగర్ ఆధ్వర్యంలో మంగళవారం బీజేపీ నాయకులు దుండిగల్, గండిమైసమ్మ తహసీల్దార్ మతిన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, సీనియర్ నాయకులు కీసరి కృష్ణారెడ్డి, శివాజీ రాజు, జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలి

దుండిగల్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్‌లో పనిచేసే కార్మికులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని ఏఐటీయూసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ కమిషనర్ సాబేర్ అలీకు కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్‌లో నివాసం ఉంటున్న అర్హులైన ప్రతీ ఒక్కరికీ డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చిన వారిలో కార్మికులు నర్సమ్మ, భాగ్యమ్మ, అమృత, సత్తెమ్మ, యాదమ్మ, నాగమ్మ,దుర్గయ్య, గిరి,కృష్ణ, సురేష్, నర్సింహ, ఇతర కార్మికులు ఉన్నారు.

మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

పేట్‌బషీరాబాద్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : వాల్వ్‌కు మరమ్మతులు చేయాలని 'ఆంధ్రజ్యోతి'లో మంగళవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. జీడిమెట్ల డివిజన్‌లోని రాఘవేంద్ర కాలనీ ముత్యాలమ్మ అమ్మవారి కమాన్, గోదా వరిహోమ్స్ కమాన్ వద్ద గల వాల్వ్‌కు సిబ్బంది మరమ్మతులు చేసి, తాగునీరు వృథాను అరికట్టారు. దీంతో స్థానికులు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞలు తెలిపారు.


వాల్వ్‌కు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది


డబుల్ బెడ్ రూమ్ సముదాయ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మౌలిక వసతులు కల్పిస్తా : ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : డబుల్ బెడ్‌రూమ్ సముదాయంలో మౌళిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వాసులు జీడిమెట్ల డివిజన్‌లోని పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిసి సమస్యలను వివరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం రూపొందించిన 2025 నూతన క్యాలెండర్‌ను వివేకానంద్ విశ్వవిద్యాలయం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ సముదాయ వాసులు, కౌన్సిలర్ జక్కుల కృష్ణయాదవ్, విజయ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


ఎమ్మెల్సీ రాజుకు వినతిపత్రం అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

కమ్యూనిటీహాల్ నిర్మించాలని ఎమ్మెల్సీకి వినతి

గాజులరామారం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): బాలయ్యబస్తీలో నూతన కమ్యూనిటీ హాల్‌ను నిర్మించాలని బస్తీ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు స్పందించిన ఆయన మీ సమస్యకు పరిష్కారం చూపుతానని వారికి హామీనిచ్చారు. కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు విజయరాంరెడ్డి, నగేష్, పార్వతి, చిన్న, జయమ్మ, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

పతంగుల మాటున ప్రమాదాలు

పేట్‌బషీరాబాద్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి అంటే మొదట గుర్తుకు వచ్చేది పతంగులు. ఇప్పటికే మార్కెట్లలో గాలి పటాల దుకాణాలు వెలిశాయి. వీటిలో పతంగులు, మాంజా దారాలు, క్యాండిల్స్ ప్యారాషూట్, ఫ్యాన్సీ ఐటమ్స్, చెరకా మొదలైనవి విక్రయిస్తున్నారు. దీంతో పెద్దలు, పిల్లలు ఉదయం, సాయంత్రం, సెలవు దినాల్లో పతంగులు ఎగుర వేస్తూ సందడి చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఏటా సంక్రాంతి సందర్భంగా ఎగుర వేసే గాలి పటాలు కారణంగా ఎక్కడో ఒక చోట విషాద సంఘటనలు జరుగుతున్నాయి. పండుగను అందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాల్సి ఉండగా, తెలిసి తెలియని వయస్సులో చిన్న పిల్లలు ప్రమాదాల బారిన పడుతున్నారు. పట్టణాల్లో మైదాన ప్రాంతాల్లో లేకపోవడంతో బహుళ అంతస్తుల భవనం పైకప్పుల నుంచి పతంగులను ఎగురవేస్తారు. పిట్ట గోడలు లేని పైకప్పుల అంచుల వద్ద పతంగులు ఎగుర వేసే క్రమంలో ప్రమాదాలు పొంచి ఉంటాయి. అలాగే గాలి పటాలు విద్యుత్ లైన్లపై పడిన సందర్భంలో వాటిని దక్కించుకొనే ప్రయత్నంలో విద్యుత్ ఘాతానికి గురయ్యే అవకాశమూ ఉంది. చైనా మాంజాల కారణంగా పక్షులు ప్రాణాపాయం కలిగే పరిస్థితులు నెలకొంటాయి. నైలాన్, సింథటిక్ దారానికి గాజుపొడి, కొన్ని రసాయనాలు కలిపి తయారు చేయడంతో చైనా మాంజాలు తెగకుండా దృఢంగా ఉండి, ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని పిల్లలు గాలి పటాలు ఎగుర వేస్తుంటే తల్లిదండ్రులు గమనిస్తుండటం మంచిది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- భవనాలు, గోడలు, బాల్కానీల పైనుంచి గాలి పటాలను ఎగుర వేయవద్దు.
- పిల్లలు భారీ భవన సముదాయాలు, విద్యుత్ తీగలు, సెల్‌ఫోన్ టవర్ల సమీపంలో గాలి పటాలు ఎగుర వేసే సాహసం చేయవద్దు.
- పతాంగులు విద్యుత్ తీగలు, చెట్లపై పడితే తీసుకునే ప్రయత్నం చేయవద్దు.
- రోడ్ల వెంట గాలి పటాలు ఎగుర వేయవద్దు. గాలిలో ఎగురుతున్న పతంగిని చూసుకుంటూ వాహనాలను రాకను గమనించకపోతే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది.


అమ్మకానికి సిద్ధంగా పతాంగులు, దారాలు